# ములకలపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్

- మట్టి ఇటుకల పరిశీలన
- అంతర్ పంటల సాగు ద్వారా రైతులకు లాభదాయకం
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**ములకలపల్లి ఫిబ్రవరి 8 నవభూమి:** రైతులు ఒకే పంట మీద ఆధారపడకుండా అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం ములకలపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా ములకలపల్లి మండల పరిధిలో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మట్టి ఇటుకలతో నిర్మించే ప్రహరీ గోడ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానికంగా మట్టితో తయారు చేసిన ఇటుకలను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పూసుగూడెం పంచాయతీ పాతూరు గ్రామంలో రైతు ఈదర మురళి సాగు చేస్తున్నటువంటి ఫారాం పౌండ్ లో చేపల పెంపకాన్ని పరిశీలించి, ఇంకా ఫారాం పాండ్ అభివృద్ధి చెయ్యడానికి ఏ రకం చేపల పెంపకం ద్వారా ఎక్కువ ఆదాయం చేకూరుతుందో తగు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర్ పంటగ చేపల పెంపకం, మునగ, నాటు కోళ్లు తేనెటీగల పెంపకం వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. ఈ అంతర్ పంటల సాగుకు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంట వేసుకున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు సబ్సిడీలు అందుతాయని అదేవిధంగా పంట చేనులో ఫారం ఫాండ్ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా తీయడం జరుగుతుందని, ఈ ఫారం పాండ్ లో రైతులు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో రేవతి, ఎం పి ఓ లక్ష్మయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్, పీ ఆర్ ఏఇ సురేష్, ఆర్ ఐ బద్రునాయక్, పంచాయతీ కార్యదర్శి రవి, మండలంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# ఘనంగా జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్

- 3 రోజుపాటు విజయవంతంగా స్పోర్ట్స్ మీట్
- విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు






**కొత్తగూడెం ఫిబ్రవరి 8 నవభూమి ప్రతినిధి:** మూడు రోజుల పాటు జరిగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ లో శనివారం ఘనంగా జరిగాయి. జిల్లా పోలీస్ శాఖలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ 100 మీటర్స్ పరుగు పందెం ఫైనల్, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్ లను తిలకించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని తమ ఆసక్తిని చూపినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన కొన్ని క్రీడా పోటీలను చూసి సిబ్బంది లోని పోరాట పటిమను గమనించానన్నారు. వయసుతో కూడా సంబంధం లేకుండా కొంతమంది అధికారులు, సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్లో విభాగాల వారీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేసి వారికి మెడల్స్ ను అందజేశారు. పోటీ ప్రపంచంలో గెలుపోటములు సహజమని, క్రీడలలోనే కాదు జీవితంలో కూడా ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. స్పోర్ట్స్ మీట్ ను అద్భుతంగా ఏర్పాటు చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబ్ డివిజన్ల వారీగా క్రీడాకారులు స్పోర్ట్స్ మీట్ ముగింపు పేరెడ్ తో ఎస్పీ కి గౌరవ వందనాన్ని సమర్పించారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ విజ్ఞప్తి మేరకు ఎస్పీ జిల్లా పోలీస్ యాన్యూవల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బంది తమ అనందత్సవాలను వ్యక్తపరిచారు

నవభూమి

జిల్లా అనుబంధం

09 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి- సేంద్రియ సాగును ప్రోత్సహించాలి

- మెగా ఆర్గానిక్ మేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 8:** ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధవహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని దాని వల్ల అనారోగ్యాల భారీనపడుతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని టిడిపి ఆఫీస్ పక్కన గల సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో గ్రామ భారతి, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఆర్గానిక్ మేళాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. రసాయనాలు ఎక్కువగా వినియోగించిన ఆహార పంటలను తినడం వల్ల అనారోగ్యాల భారీనపడుతున్నారన్నారు. ముఖ్యంగా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు ప్రజలు గురవుతున్నారన్నారు. జంక్, ఫాస్ట్ ఫుడ్లకు బదులు సేంద్రియ పద్ధతిలో ఎటువంటి రసాయనాలు వాడకుండా పండించిన పంటలను ఉపయోగించడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని మంత్రి తెలిపారు. మన పూర్వీకులు మనం తినే ఆహార పదార్థాలను ఇంటి పేరట్లోనో, చేలల్లోనో పండించుకుని తినే వారని అందువల్లనే ఆరోగ్యంగా ఉండేవారని మంత్రి తెలిపారు. ఇప్పుడు ప్రజలు కూడా అవిధంగా సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన ఆహార పంటలను వినియోగించాలని తెలిపారు. ప్రభుత్వం తరుపున కూడా సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్గానిక్ మేళాను ఏర్పాటు చేసిన నిర్వహకులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన ఆర్గానిక్ మేళాకు అపూర్వ స్పందన లభించిందని ఆయన తెలిపారు. వినియోగదారుల స్పందన మేరకు ప్రతి నెల రెండవ శనివారం, ఆదివారం ఆర్గానిక్ మేళాను గ్రామభారతి, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేళాలో సేంద్రియ పద్ధతిలో సాగు చేసి పండించిన కూరగాయలు, పండ్లు, చిరు ధాన్యాలు, దంపుడు బియ్యం, దేశవాళి ఆవు నెయ్యి, గానుగ నూనెలు, వనమూలికల పొడులు, పసుపు, బెల్లం, తేనె, చేనేత వస్త్రాలు, జూట్ బ్యాగులు వంటివి లభిస్తాయని తెలిపారు. ఆదివారం కూడా ఆర్గానిక్ మేళా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన పంటలను ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేందర్, చావా నారాయణరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రామభారతి బాధ్యులు కుతుంబాక మాధవి, నాగేశ్వరరావు, నరేంద్ర స్వరూప్, సేంద్రియ రైతులు తదితరులు పాల్గొన్నారు





## ఖమ్మం లలితా వారి ప్రతిష్టాత్మకమైన 60వ బ్రాంచ్ షోరూంను ప్రారంభించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 8 :** తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం వైరారోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలరీని ప్రారంభించారు. వీడియోస్ కాలనీలోని రామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల ఆరోగ్య మాత చర్చి, ఎస్ఆర్ గార్డెన్స్, ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్, రాం లీలా ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.











# బదిలీ అయిన ఎంఈఓ వెంకటేశ్వర్లకు ఘన సన్మానం

- సేవలు కొనియాడిన ఎంఈఓ వెంకట్, ఉపాధ్యాయులు

**కామేపల్లి,నవభూమి ,ఫిబ్రవరి 8 :** కామేపల్లి మండల విద్యాశాఖ అధికారిగా సుమారు రెండు ఏళ్ల పాటు బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గోవింద్ రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కొత్తపల్లి ని సన్మానించి వారి సేవలను కొనియాడారు. అదే విధంగా ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టి విద్యాభివృద్ధికి, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న గుగులోత్ వెంకట్ ను కూడా ఘనంగా సన్మానించారు. మండల నోడల్ ఆఫీసర్, గోవింద్రాల హై స్కూల్ హెచ్ఎం బి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు, సన్మానోత్సవ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎన్ఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమగ్ర విద్యాభివృద్ధికి, సమాజ అభ్యున్నతికి, ముఖ్యంగా ఎస్ఎస్సి లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి ఆదర్శంగా నిలవాలని అన్నారు.



చేసే పనిని బట్టే సమాజంలో గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తికి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. గరిడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమళ్ళ పవన్ ఎంఈఓ లు, ఎం ఎన్ ఓ పై ప్రత్యేక కవితలు రాసి ఆలపించి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఘనంగా నిర్వహించిన ఈ వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. జ్యోతి, కోటేశ్వరరావు, రమేష్, నిర్మల, జిల్లా నాయకులు కొండి కుమారస్వామి, తోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాలు సాధ్యం

- దశల వారి ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి
- జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 8 :** మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం జరిగిన యుద్ధభేరి సన్నహాక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏండ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అనేకమార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కానీ అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేరలేకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. మూడు ప్రధాన జర్నలిస్ట్ యూనియన్లు అయిన ఐజేయు, టీజేఎఫ్, ఫెడరేషన్ తో పాటు హౌసింగ్ సొసైటీ కృషితో అధికారుల ఆమోదంతో ఏ అడ్డంకి లేకుండా ఇండ్ల స్థలాలు వచ్చాయనుకున్న సందర్భంలో కుంటి సాకులతో అడ్డు పడడం తీవ్ర నిరాశలకు లోనయ్యామని అన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీతో కలసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్రెస్ క్లబ్ వేదికగా యుద్ధభేరి మోగించారు.




ఈ కార్యక్రమంలో ఐజేయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టీజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, హెచ్ఎంటీవీ గణేష్, సీనియర్ సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారులు నామా పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జర్నలిస్ట్ నాయకులు టీఎస్ చక్రవర్తి, ఎస్.కె జానీపాషా, మేడి రమేష్, గోవింద్, సంతోష్, పాశం వెంకటేశ్వర్లు, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, ఖాసిం, ప్రభాకర్ రెడ్డి, మందుల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు, నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకట్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ స్కాలర్షిప్‌లో కాకర్లపల్లి విద్యార్థుల ప్రతిభ

- పదిమంది విద్యార్థుల ఎంపిక
- 100లో 33 మంది సత్తుపల్లి మండలం వారే
- జిల్లాలో కాకర్లపల్లికి 2వ స్థానం

**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 8 :** జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు సత్తుపల్లి మండలం కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఖమ్మం జిల్లాలో మొత్తం100 మంది విద్యార్థులను ఈ ఉపకార వేతనానికి ఎంపిక చేయగా వారిలో సత్తుపల్లి మండలానికి చెందిన వారు 33 మంది ఎంపికయ్యారు. అత్యధిక సంఖ్యలో ఉపకార వేతనానికి ఎంపిక అయిన జాబితాలో జిల్లాలో సత్తుపల్లి మండలానికి ప్రథమ స్థానం దక్కింది. ప్రతి సంవత్సరం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు కాకర్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. శుక్రవారం ఈ ఫలితాలు ప్రకటించారు. కాకర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రతిభ పరీక్ష నిర్వహిస్తుంది. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 4 సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ .12 వేల చొప్పున స్కాలర్షిప్ అందజేస్తారు. ఉపకార వేతనానికి అర్హత



సాధించిన జాబితాలో సంఖ్యాపరంగా కాకర్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు .జిల్లా మొత్తం మీద 100 మంది విద్యార్థులను ఉపకార వేతనానికి ఎంపిక చేయగా వారిలో 10 మంది విద్యార్థులు కాకర్లపల్లి హైస్కూల్ నుంచి ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్కా . రా జేశ్వర రావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు మేడా సత్యనారాయణ ,జల్లిపల్లి మురళి, నాతి రమేష్ లతో పాటు వీరికి తోడ్పాటు అందించిన ఇతర ఉపాధ్యాయులను రాజేశ్వరరావు అభినందించారు

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 8:** చట్టాలు, చట్టాల అమలు తీరుపై ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ జిల్లా సివిల్ కోర్టు న్యాయమూర్తి తిరుపతి సూచించారు. గార్ల కస్తూరి బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన పాల్గొని మాట్లాడుతూ చట్టాన్ని ధిక్కరించిన, చట్ట వ్యతిరేక వ్యవహరిస్తే చట్టపరంగా శిక్షకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలు, మహిళల పట్ల అనుసరిస్తే చట్టపరంగా జరిగే శిక్షలు, మహిళా చట్టాలు, మైనార్టీ తిరనివారు వాహనాలు నడిపితే జరిగే పరిణామాలు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం, రహదారి నిభంధనలు పాటించకపోవడం వల్ల జరిగే అనర్థాలు, చట్టపరంగా తీసుకొనే చర్యలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గార్ల - బయ్యారం సిఐ రవి కుమార్, గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష, పలువురు న్యాయవాదులు, కస్తూరి బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జగదీష్‌ను సన్మానించిన కైకొండయగూడెం యూత్



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 8:** ఖమ్మం నగర నాయిబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడిగా యలమందల జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగ కైకొండయి గూడెం యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. స్వీట్స్ పంచి,కేక్ కట్ చేసి,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కైకొండాయిగూడెంలో లో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ తనకు సహకరించిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు కైకొండయిగూడెం యూత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం పట్టణంలో ఉన్న నాయి బ్రాహ్మణులకే కాకుండా కై కొండై గూడెంలో ఉన్న వాళ్ళకి కూడా ఏ సమస్య వచ్చిన ముందుండి న్యాయం జరిగేలా చూస్తానని,కై కొండైగూడెం అభివృద్ధి లో ముందు ఉండేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కైకొండాయి గూడెం యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టణ బిజెపి నాయకుల సంబరాలు

**రామకృష్ణాపూర్-నవభూమి-** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో శనివారం పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం సీనియర్ నాయకులు ఆరు ముళ్ళ పోషం,పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీలో ఎన్నికల్లో ఎవరు ఊహించిన విధంగా భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిందని అన్నారు. 12 ఏళ్ల ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చర్మ గీతం పాడారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్, సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్, పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి పాత పాల్వంచ దేవాలయాల నుండి చీరె, సారె

■ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల







**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 8 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి)ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా పాత పాల్వంచలోని షిర్డీ సాయి బాబా, మైసమ్మతల్లి దేవాలయాల నుండి జగన్నాథపురంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారికి, శివునికి చీరె, సారె సమర్పించారు. శనివారం పాత పాల్వంచలోని 9 దేవాలయాల నుండి పూజారులు పురాణం పవన్ కుమార్ శాస్త్రి, చిలుకూరు దినకర శాస్త్రి ల ఆధ్వర్యంలో చీరె, సారె, పట్టు వస్త్రాలు, సలివిడి పెద్దమ్మతల్లికి సమర్పించారు. పాత పాల్వంచ నుండి అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు జగన్నాథపురంలోని పెద్దమ్మతల్లికి సారె సమర్పణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా దేవాలయాల కమిటీ బాధ్యులు ముత్యాల కోటేశ్వరరావు, వంగ రమేష్, మశానం శరత్, కోసూరి కిరణ్, మల్లేష్, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, బాదార్ల జోషి, మహీపతి రామలింగం, కందుకూరి రాము, చింతా నాగరాజు, నూతక్కి శ్రీనివాసరావు, గంధం నర్సింహారావు, నందా నాయక్, శివ, బానోత్ బాలాజీ, పాశం నర్సింహారావు, లోగాని సత్యం, జనార్దన్ రెడ్డి, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, గంధం వెంగళరావు, గడియకట్ట మహిళా భక్తులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ఎరుపాలెం,నవభూమి,ఫిబ్రవరి8:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో సర్వాంగాభిషేకం,స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.స్వామివారికి సాలగ్రామ మూల విరాట్ కు పంచామృతాలతో సర్వాంగాభిషేకం ఘనంగా నిర్వహించి వివిధ రకాలైన పుష్పాలతో,ముత్యాల కవచ అలంకారంతో శోభాయమానముగా స్వామివారిని అమ్మ వార్లను అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.వివిధ గ్రామాలనుంచి వచ్చిన భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.స్వామివారి నిత్య అన్నదాన పథకానికి బనిగండ్లపాడు గ్రామానికి చెందిన అడ్వకేట్ కోనా చంద్రశేఖర్ గుప్త స్నేహితులు హైదరాబాద్ నగరానికి చెందిన నర్సింగోజు శశాంక్ కావ్య దంపతులు ఒక లక్ష 116 రూపాయలు విరాళంగా ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ లకు అందించారు.వారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రములు, ప్రసాదములు అందించారు.ఈ కార్యక్రమంలో సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ డి సోమయ్య,అర్చకులు మురళి మోహన్ శర్మ,రాజీవ్ శర్మ, వెంకటరమణ, సుదర్శనశాస్త్రి,రఘురామకృష్ణ శాస్త్రి, ఆలయ సిబ్బంది,దాత కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు

# వ్యవసాయ శాఖామంత్రి తుమ్మలను కలిసిన కమ్మ మహాజన సంఘం సభ్యులు



**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 8:** ఖమ్మం కమ్మ మహాజన సంఘం సభ్యులు మరియు సంఘ పెద్దల ఆశీర్వాదంతో నూతనంగా ఏర్పాటు అయిన కమ్మ మహాజన సంఘ నూతన కమిటీ శనివారం ఉదయం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిశారు. మంత్రి సంఘ నూతన కమిటీని అభినందించి, సంఘ గౌరవాన్ని పెంచి ముందుకు తీసుకువెళ్ళాలని కోరారు. రాబోయే తరాలకు కమిటీ మార్గదర్శకంగా ఉండాలని కోరారు. నూతన కమిటీ ఎన్నికకు సహకరచించిన సంఘ సభ్యులు, సంఘ పెద్దలకు అభినందనలు తెలియచేసారు

# బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 8 :** ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన సందర్భంగా ఏనుకూరులో బిజెపి శ్రేణులు శనివారం ఘనంగా సంబరాలు జరిపారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని సెంటర్లో టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోవూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఢిల్లీలో ఎంతో కాలం తర్వాత బిజెపి అధికారం రావడంతో దేశం మొత్తంలో సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా సెక్రటరీ నరుకుళ్ల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు మోరెబోయిన కృష్ణ, గిరిజన మోర్చా జిల్లా సెక్రటరీ ఈసం రమేశ్, సీనియర్ నాయకులు వాజినేపల్లి ధరగయ్య, ఏర్పుల భిక్షం, రెంతపల్లి నారాయణ, బూత్ అధ్యక్షుడు అంజి, లక్ష్మణ్, ప్రవీణ్ పాల్గొన్నారు

## జర్నలిస్టు కుమార్తె వివాహానికి దయాకర్‌రెడ్డికి ఆహ్వానం



**కారేపల్లి,నవభూమి,ఫిబ్రవరి 8:** కారేపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు కొత్తూరి శ్రీనివాస్-రాధ దంపతుల కుమార్తె లావణ్యలహరి వివాహం ను ఈనెల 13న ఖమ్మం జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నారు. ఆ వివాహానికి సంబంధించి శుభలేఖను శనివారం రాష్ట్ర రెవిన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంచార్జీ తంబూరి దయాకర్‌రెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సోసైటీ డ్కెరక్టర్లు కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్,మాధారం మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, పాల్తియా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ అనంత రాములు



**కామేపల్లి, నవభూమి, ఫిబ్రవరి 8 :** కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు పోలెబోయిన ముత్తయ్య- నరసమ్మ దంపతుల కుమారుడు వివాహ వేడుక ముచ్చర్ల వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగింది. ఈ వేడుకలో కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ గుంపెనపల్లి అనంత రాములు - నాగమణి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించా రు.

## ఢిల్లీలోఅధికారం సాధించిన సందర్భంగా సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు

**చేగుంట ఫిబ్రవరి 9 నవభూమి-** ఢిల్లీలో ఘన విజయం సాధించిన సందర్భంగా సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని సాధించిన సందర్భంగా బిజెపి నాయకులు పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వెళ్ళవచ్చారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉన్న అన్ని రోజులు అన్ని రాష్ట్రాల్లో ఘనవిజయం సాధిస్తూ ముందుకు తీసుకుపోతున్నామని నరేంద్ర మోడీని నమ్మి ప్రజలు వారికి పట్టం కడుతున్నారని బిజెపి అంటే నరేంద్ర మోడీ నరేంద్ర మోడీ అంటే బిజెపి అని దిశగా ఢిల్లీ లో ఉన్న ప్రజలు భారీగా సీట్లు వచ్చి అధికారాన్ని తీసుకువచ్చిన ప్రజలకు అభినందనలు తెలుపుతున్న చేగుంట బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చింతల భూపాల్ గోవింద్ సాయిబాబా కరణం గణేష్ రఘువీర్రావు రాజేష్ నాగరాజ్ ఎమ్ ఆర్ రమేష్ కుమ్మరి నర్సింలు నరసింహ గౌడ్ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొని మిఠాయిలు పంచుకున్నారు



## ఖమ్మం లలితా వారి ప్రతిష్టాత్మకమైన

# 60వ బ్రాంచ్ షోరూం ప్రారంభం

- ■ ప్రారంభించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ■ డబ్బులు ఎవరికి ఊరికే రావు, అన్ని నగల షోరూమ్‌లలో చూశాకే మా లలితా జ్యువెలరీకి రండి
- ■ లలితా జ్యువెలరీ షోరూమ్స్ అధినేత ఎం కిరణ్ కుమార్



**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 08 :** నమ్మకానికి , నాణ్యతకు చిరునామా లలితా జువెల్లరీ షోరూమ్ అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. శనివారం ఖమ్మంలోని లలితా జువెల్లెరి 60 వ బ్రాంచ్ ప్రారంభోత్సవం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభసూచికమని, లలితా జ్యూవెల్లరీ అధినేత కిరణ్ కుమార్ సేవలు ప్రశంసనీయమైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. 41 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి అని వారన్నారు. తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలను అందించేందుకు సిద్ధంగా ఉందని, తద్వార ప్రజలు పెద్దమొత్తంలో తమ కష్టార్జితాన్ని ఆదా చేయొచ్చు! అంతేకాదనీ, ప్రారంభోత్సవం సందర్భంగా మార్కెట్లోనే ఇతర షోరూంలలో లభించని సరికొత్త 'బంగారు నగల కొనుగోలు పథకం'ను కూడా అందిస్తోందని వారన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆధరణను పొందిన లలితా జ్యువెల్లరి, అని వారన్నారు. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో, వినియోగదారుల ఆశీస్సులతో ఈ షోరూంలను ఆరంభిస్తుండటం మరింత విశేషం అని అన్నారు. అనంతరం లలితా జ్యూవెలరీ షోరూమ్ అధినేత కిరణ్ కుమార్ మాట్లాడుతూ తమ బ్రాంచులు వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, అనకాపల్లి, గాజువాక, విజయనగరం, తుని, అనంతపురం, కడప, ఒంగోలు, కర్నూలు, నరసారావుపేట,అమలాపురం, నిజామాబాద్, వరంగల్, మిర్యాలగూడ, హైదరాబాద్లోని కూకట్పల్లి, సోమాజిగూడ, దిల్సుఖ్నగర్, చందానగర్, సుచిత్రాసర్కిల్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆధరణను చూసి దక్షిణభారతదేశం వ్యాప్తంగా మా సేవలు విస్తృతం చేయాలనుకుంటున్నామని అన్నారు. ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎక్కువ స్థాయిలో ప్రజలు మా ఇతర షోరూంలకు వచ్చి నగలు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. తొలుత షోరూమ్ ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ప్రారంభించిన అనంతరం జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం షోరూమ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర డిప్యూటి మేయర్ ఫాతిమా జొహారా తదితరులు ప్రస%శీ%గించారు.









# భీమారంలో బీజేపీ విజయోత్సవ సంబరాలు

- ■ స్థానిక ఎలక్షన్లో బీజేపీ విజయం సాధిస్తుంది మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 08 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో ఢిల్లీ ఎన్నికలలో బీజేపి అఖండ విజయం సాధించడంతో భీమారం బిజెపి మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ ఆధ్వర్యంలో భీమారం చౌరస్తాలో బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ మాట్లాడుతూ... ఢిల్లీ అసెంబ్లీలో ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం



సాధించిందన్నారు. ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ డబల్ ఇంజన్ సర్కార్ నినాదం పని చేసిందని, బిజెపికి దళిత, ఓబీసీ ఓటర్లు మద్దతు లభించిందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలోని ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలు బిజెపి గెలిచేలా నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.